ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలి : కలెక్టర్ వీపీ గౌతమ్

మాట్లాడుతున్న ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్

మామిళ్లగూడెం, జూన్ 11 : ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో పెద్దఎత్తున విద్యార్థులను చేర్పించాలని, బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ వీపీ గౌతమ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో బడిబాట, అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పూర్తిపై విద్యాశాఖ, ఇంజినీరింగ్, మండల సమాఖ్యలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామగ్రామాన బడిబాట పక్కాగా నిర్వహించి బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కిచెన్‌షెడ్డు, టాయిలెట్స్ మిగిలిన నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. వారంలోగా పనులన్నీ పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. మహిళా సంఘాలే పనులు చేపట్టాలని, నిధుల మంజూరు విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని తెలిపారు. పాఠశాలల పునఃప్రారంభం రోజున పాఠశాలలను అరటి, మామిడి ఆకులతో అలంకరణ చేయాలని, పండుగ వాతావరణం స్ఫూరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, జడ్పీ సీఈవో ఎస్.వినోద్, డీఆర్డీవో ఆర్.సన్యాసయ్య, డీఐఈవో రవిబాబు, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి జ్యోతి, ట్రైబల్ వెల్ఫేర్ డీడీ విజయలక్ష్మి, పంచాయతీరాజ్, మున్సిపల్, ఆర్‌అండ్‌బీ ఈఈలు, అధికారులు పాల్గొన్నారు.

గంజాయి విక్రేతల అరెస్టు

నిందితులతో ఎక్సైజ్ అధికారులు

మామిళ్లగూడెం, జూన్ 11 : ఖమ్మం నగరంలో ఇద్దరు గంజాయి విక్రేతలను ఎక్సైజ్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఎక్సైజ్‌స్టేషన్-2 సీఐ చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలో ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా కామేపల్లి మండలం, మర్రిగూడెం గారమానికి చెందిన పొతనబోయిన శ్రీనివాస్, రాయల ఉపేందర్ వద్ద 300 గ్రాముల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. వీరిని అరెస్టు చేసి సెల్‌ఫోన్ సీజ్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

సీజ్ చేసిన వాహనాలు వేలం

ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో సీజ్ చేసిన వాహనాలను వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. రెండోస్టేషన్ పరిధిలో ఉన్న మూడు ద్విచక్ర వాహనాలను బుధవారం ఉదయం 11గంటలకు టీడీపీ కార్యాలయం వద్ద ఉన్న ఎక్సైజ్ స్టేషన్-1 ప్రాంగణంలో వేలం నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు అధికారులను సంప్రదించాలన్నారు.

వారసుల జీవితాల్లో కొత్త వెలుగులు..

డిపెండెంట్ల గరిష్ట వయో పరిమితి 40 ఏళ్లకు పెంపు
తక్షణమే లబ్ధిపొందనున్న 300 మంది నిరుద్యోగులు
2018 మార్చి నుంచి వర్తింపు
సింగరేణి సీఎండీ బలరాం

సింగరేణి సీఎండీ బలరాం

కొత్తగూడెం సింగరేణి, జూన్ 11: సింగరేణిలో కారుణ్య ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయో పరిమితిని పెంచుతూ యాజమాన్యం నిర్ణయం తీసుకోవడంతో వారసుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాయి. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు కారుణ్య నియామకాల్లో గరిష్ట వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచుతూ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసినట్లు సంస్థ సీఎండీ బలరాం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వయో పరిమితి నిబంధనతో వందలాది మంది అభ్యర్థులు దశాబ్ద కాలంగా ఉద్యోగ అవకాశాలను అందుకోలేకపోయారన్నారు. పెండింగ్‌లో ఉన్న ఈ అంశంపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఇటీవల హైదరాబాద్‌లో అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో బదిలీ వర్కర్లకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇస్తున్న సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారన్నారరు. ఈ విషయంపై కూలంకశంగా చర్చించి సింగరేణి బోర్డాఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఒప్పించి సానుకూల నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. 2018 మార్చి 9వ తేదీ నుంచి ఈ గరిష్ట వయో పరిమితి సడలింపు స్కీం వర్తింపజేయనున్నామని తెలిపారు. కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, డిపెండెంట్ ఉద్యోగాలకు గరిష్ట వయోపరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచాలని ఎంతో కాలంగా యాజమాన్యానికి మొరపెట్టుకున్నారు. సానుకూలంగా స్పందించిన యాజమాన్యం గరిష్ట వయో పరిమితిని 40 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

అర్హులకు వెంటనే ఉద్యోగాలు

40 ఏళ్లకు సవరించిన ఉత్తర్వుల ప్రకారం అర్హులైన వారికి వెంటనే ఉద్యోగాలు కల్పిస్తామని సంస్థ సీఎండీ బలరాం పేర్కొన్నారు. 2018 మార్చి 9వ తేదీ నుంచి ఈ స్కీం అమలులోకి వస్తుందన్నారు. దీనికోసం సంబంధిత ఏరియాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అయితే ఇప్పటికే ఉద్యోగానికి బదులు ఏక మొత్తం సొమ్ము తీసుకున్న వారికి కానీ, అర్హులైన వేరే వారసునికి ఉద్యోగం పొందిన వారు కానీ ఈ కొత్త సవరణ ప్రకారం తిరిగి ఉద్యోగం అవకాశం లేదని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు పాత గరిష్ట వయోపరిమితి నిబంధన ప్రకారం ఉద్యోగం పొందలేని, ఎటువంటి సెటిల్‌మెంట్ జరగని కేసులకు మాత్రమే ఈ కొత్త స్కీం అమలవుతుందని పేర్కొన్నారు.

రేపటి నుంచి ఉద్యోగోన్నతుల ఆప్షన్స్

1,030 మందికి ప్రమోషన్ అవకాశం
ఖాళీలు విడుదల చేసిన విద్యాశాఖాధికారులు

కలెక్టర్‌కి వినతిపత్రం అందజేస్తున్న టీపీటీఎఫ్ నాయకులు

ఖమ్మం ఎడ్యుకేషన్, జూన్ 11 : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలు, ఉద్యోగోన్నతుల ప్రక్రియ వేగంగా జరుగుతున్నది. షెడ్యూల్ ప్రకారం విద్యాశాఖాధికారులు జాబితాలను విడుదల చేస్తున్నారు. ఎస్‌జీటీల నుంచి స్కూల్ అసిస్టెంట్స్‌గా ఉద్యోగోన్నతి పొందే ఉపాధ్యాయుల సర్టిఫికెట్ల పరిశీలన గతంలోనే పూర్తికాగా, ఇటీవల అప్‌గ్రేడ్ అయిన ఎల్‌పీ తెలుగు, హిందీ, పీడీ పోస్టులకు సంబంధించిన ఉపాధ్యాయుల ధ్రువపత్రాల పరిశీలన పూర్తయింది. ఉపాధ్యాయుల వివరాలను విద్యాశాఖాధికారులు పరిశీలన చేసి రాష్ట్ర ఉన్నాతాధికారులకు పంపించారు. టీచర్ల సమాచారంతోపాటు ఖాళీల జాబితాను అందజేశారు.

ఖాళీలు విడుదల..

విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్‌ల వారిగా సబ్జెక్ట్‌లలో ఖాళీలను తెలుగు, ఇంగ్లిష్ మీడియం ఖాళీలను విద్యాశాఖాధికారులు మంగళవారం విడుదల చేశారు. స్కూల్ అసిస్టెంట్‌లుగా ఉద్యోగోన్నతి పొందనున్న ఎస్‌జీటీలు 504 మంది కాగా, అప్‌గ్రేడ్ అయిన ఎల్‌పీ తెలుగు, హిందీ, పీఈటీ ఉపాధ్యాయులు 526మంది ఉన్నారు. మొత్తంగా 1,030 మందికి సంబంధించిన ఖాళీలను ప్రకటించారు. మండల విద్యాశాఖాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు సమాచారం అందజేశారు. జాబితాను ఆమోదించి వాటిని రాష్ట్ర ఉన్నాతాధికారులకు పంపించారు. ఉద్యోగోన్నతులు పొందే ఉపాధ్యాయులకు సంబంధించిన అప్పీల్స్‌ను బుధవారం స్వీకరించనున్నారు. జిల్లా విద్యాశాఖాధికారి స్వీకరించిన అప్పీళ్లలో జెన్యూనిటీ ఉన్నవాటిని పరిష్కరించి తర్వాత తుది జాబితా ప్రకటిస్తారు. ఉపాధ్యాయులు ఈ నెల 13వ తేదీ నుంచి ఆప్షన్స్ ఆన్‌లైన్ ద్వారా ఎంపిక చేసుకోవాలి. సీనియార్టి ప్రాతిపదికన ఉపాధ్యాయులకు పాఠశాలలు కేటాయించబడతాయి. ఉద్యోగోన్నతుల అనంతరం ఎస్‌జీటీల బదిలీలు జరగనున్నాయి.

అప్పీల్‌కు అవకాశం ఇవ్వాలని వినతి

ఉద్యోగోన్నతుల ప్రక్రియలో భాగంగా ఆన్‌లైన్ అప్పీల్‌కు సైట్ ఓపెన్ కానందున మరొక రోజు అవకాశం ఇవ్వాలని టీపీటీఎఫ్ నాయకులు విజయ్ ఆధ్వర్యంలో కలెక్టర్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఒకే వ్యక్తికి ఎక్కువ సబ్జెక్ట్‌లలో ప్రమోషన్‌కు అవకాశం ఉన్నప్పటికీ ఒకే సబ్జెక్ట్‌కు ప్రమోషన్ పొందేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

ఎంఆర్ఐ పరీక్ష ఇక చౌక

- 18 లక్షలకే స్కానింగ్ యంత్రం
- హాంకాంగ్ శాస్త్రవేత్తల అభివృద్ధి
- తగ్గనున్న ఎంఆర్ఐ స్కాన్ ధర

బెంగళూరు, జూన్ 11: హాంకాంగ్ యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్తల బృందం చౌకైన మాగ్నెటిక్ రెసొనెన్స్ ఇమేజింగ్(ఎంఆర్ఐ) యంత్రాన్ని తయారుచేసింది. ఇప్పుడు వినియోగంలో ఉన్న ఎంఆర్ఐ యంత్రాలతో పోలిస్తే దాదాపు 50 రెట్లు తక్కువ ధరకే దీన్ని తయారుచేసే అవకాశం ఉంటుందని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ యంత్రం అందుబాటులోకి వస్తే ఎంఆర్ఐ స్కానింగ్ ధర కూడా భారీగా తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుతం అత్యంత ఖరీదైన వైద్య పరీక్షల్లో ఎంఆర్ఐ స్కానింగ్ ఒకటి. గుండె, మెదడు, ఎముకల సంబంధ సమస్యలను తెలుసుకోవడానికి, క్యాన్సర్లను గుర్తించడానికి వైద్యులు ఎక్కువగా పేషెంట్లకు ఎంఆర్ఐ స్కానింగ్ చేయిస్తారు. ఎంఆర్ఐ చేయించడానికి దాదాపుగా రూ.7 వేల నుంచి రూ.15 వేల వరకు ఖర్చు అవుతుంది. కొన్నిచోట్ల ఇంతకంటే తక్కువ ధరకు చేస్తున్నప్పటికీ ఇందుకోసం వెయిటింగ్ పీరియడ్ ఎక్కువగా ఉంటుంది. ఎంఆర్ఐ పరీక్షకు ఇంత ఎక్కువ ధర ఉండటానికి ప్రధాన కారణం ఈ పరీక్ష చేసే యంత్రం ఖరీదైనది కావడమే. మన దేశంలో 3-టీ ఎంఆర్ఐ మెషీన్ ధర దాదాపుగా రూ.9 కోట్ల నుంచి రూ.13 కోట్ల వరకు ఉంటుంది. దీనికి అవసరమైన సదుపాయాల కోసం మరింత ఖర్చు అవుతుంది. ఇంత భారీ ధర పెట్టి ఎంఆర్ఐ యంత్రం కొనుగోలు చేయడం వల్ల పరీక్షకు సైతం ఎక్కువగా ధర వసూలు చేస్తున్నారు.

ధర తక్కువ.. నిర్వహణ సులభం

ధర ఎక్కువగా ఉండటం వల్ల పేదలు అవసరమైనప్పుడు ఎంఆర్ఐ పరీక్ష చేయించుకోలేకపోతున్నారు. ఈ పరిస్థితిని గుర్తించిన హాంకాంగ్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు ఈ కొత్త ఎంఆర్ఐ యంత్రాన్ని తయారుచేశారు. దీని ధర దాదాపు 22 వేల డాలర్లు ఉంటుంది. భారతీయ కరెన్సీలో ఇది రూ.18.4 లక్షలు. తక్కువ సామర్థ్యం గల 0.05 టెస్లా(టీ) అయస్కాంతాలతో ఈ కొత్త ఎంఆర్ఐ యంత్రాన్ని తయారుచేశారు. సాధారణ ఎంఆర్ఐ యంత్రాన్ని ప్రత్యేక రక్షణ కలిగిన గదిలో ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇందులోని అయస్కాంతాలను చల్లబరిచేందుకు లిక్విడ్ హీలియం వాడతారు. దీనికి విద్యుత్తు సదుపాయం కూడా వేరుగా ఇవ్వాల్సి ఉంటుంది. ఈ కొత్త ఎంఆర్ఐ యంత్రాన్ని మాత్రం సాధారణ గదిలోనే ఏర్పాటు చేయవచ్చని, దీనికి హీలియం కూలెంట్ అవసరం లేదని, మామూలు విద్యుత్తు ఔట్‌లెట్‌తోనే వినియోగించవచ్చని శాస్త్రవేత్త డాక్టర్ ఎడ్వూ తెలిపారు. దీని ధర తక్కువ అని, నిర్వహణ సులభమని, విద్యుత్తు వినియోగం కూడా తక్కువేనని తెలిపారు. అయితే, 3టీ ఎంఆర్ఐ యంత్రంతో పోలిస్తే ఈ 0.05టీ ఎంఆర్‌టీ యంత్రంలో ఇమేజ్ నాణ్యత తక్కువగా ఉంటుందని పలువురు వైద్యులు అభిప్రాయపడుతున్నారు. దీనికి పరిష్కారంగా ఏఐని వినియోగిస్తున్నామని, ఏఐ ద్వారా ఇమేజ్ నాణ్యతను పెంచొచ్చని ఎడ్వూ చెప్తున్నారు.

కన్నడ నటుడు దర్శన్ అరెస్ట్

- హత్య కేసులో అదుపులోకి
- నటి పవిత్ర గౌడ కూడా అరెస్ట్
- పవిత్రపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని హత్య చేసినట్టు ఆరోపణలు

బెంగళూరు, జూన్ 11: ప్రముఖ కన్నడ నటుడు దర్శన్ తూగుదీప ఓ హత్య కేసులో అరెస్ట్ అయ్యారు. తన సహచర నటి పవిత్ర గౌడపై అనుచిత వ్యాఖ్యలు చేశాడన్న కోపంతో రేణుకాస్వామి అనే వ్యక్తిని హత్య చేశాడన్న ఆరోపణలపై ఛాలెంజింగ్ స్టార్‌గా పేరొందిన దర్శన్‌ను మంగళవారం పోలీసులు మైసూరులోని ఒక హోటల్‌లో అరెస్ట్ చేశారు. ఈ కేసులో నటి పవిత్రతోపాటు మరో 11 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని బెంగళూరు మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చగా ఆరు రోజుల పోలీస్ కస్టడీ విధించారు. ఒక ఫార్మా కంపెనీలో పనిచేస్తున్న రేణుకాస్వామి.. సామాజిక మాధ్యమంలో నటి పవిత్రా గౌడపై అవమానకర రీతిలో వ్యాఖ్యలు చేయడంతో అతడిని హత్య చేసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు.

హత్య చేసి.. మురికి కాల్వలో పడేసి..

ఈ నెల 9న స్వామి మృతదేహం దొరికింది. కామాక్షిపాలస్య పోలీస్ స్టేషన్ పరిధిలోని పత్తంగెర్‌లోని ఒక షెడ్‌లో రేణుకాస్వామిని హత్య చేసి, మృత దేహాన్ని ఒక మురికి నీటి డ్రెయిన్‌లో పడేశారు. పోలీసులు సీసీ టీవీ ఫుటేజ్, ఇతర సాంకేతిక ఆధారాలతో అనుమానితులు 11 మందిని అరెస్ట్ చేశారు. వారి స్టేట్‌మెంట్‌లు ఆధారంగా దర్శన్, పవిత్రలను మంగళవారం అరెస్ట్ చేశారు. ఈ హత్యలో దర్శన్ నేరుగా పాల్గొన్నారా? లేక హత్య కుట్రలో భాగస్వామిగా ఉన్నారా? అన్నది దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. కరియా, క్రాంతివీర, సంగొల్లి రాయన్న, నవగ్రహ, సారథి, మెజిస్టిక్, బుల్‌బుల్ వంటి విజయవంతమైన చిత్రాల్లో దర్శన్ నటించారు. అరెస్టు నేపథ్యంలో దర్శన్ ఇంటి వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

అక్రమ తుపాకీ కేసులో బైడెన్ కుమారుడు దోషి

దేశాధ్యక్షుడి కొడుక్కి శిక్ష పడటం ఇదే తొలిసారి

న్యూయార్క్, జూన్ 11: అక్రమంగా తుపాకీని కలిగి ఉన్నాడన్న ఆరోపణలకు సంబంధించిన మూడు కేసుల్లో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కుమారుడు హంటర్ బైడెన్‌ను న్యాయస్థానం దోషిగా నిర్ధారించింది. అయితే అతనికి విధించే శిక్షను ఇంకా ప్రకటించ లేదు. సాధారణంగా దోషిగా నిర్ధారించిన 120 రోజుల్లో నిందితుడికి శిక్ష విధిస్తారు. కాగా, ఒక దేశ అధ్యక్షుడి కుమారుడికి కేసులో శిక్ష పడటం అమెరికా చరిత్రలో ఇదే ప్రథమం. మారణాయుధం కొనేటప్పుడు తన దగ్గర ఉన్న మాదకద్రవ్యం గురించి అబద్ధం చెప్పాడని హంటర్ బైడెన్‌పై మొదటి అభియోగం. ఈ కేసులో అతడు 10 ఏండ్ల పాటు శిక్షను ఎదుర్కొనే అవకాశం ఉంది. అలాగే రెండో కేసులో ఐదేండ్లు, మూడో కేసులో మరో పదేండ్లు శిక్ష పడవచ్చు. అయితే న్యాయస్థానం ఇచ్చే ఏ తీర్పునైనా అంగీకరిస్తానని, న్యాయవ్యవస్థను గౌరవిస్తానని జో బైడెన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

సంక్షిప్త వార్తలు

• హెబ్బే జలపాతంలో పడి హైదరాబాదీ దుర్మరణం

చిక్కమగళూరు (కర్ణాటక), జూన్ 11: కర్ణాటకలోని హెబ్బే జలపాతానికి విహారయాత్రకు వెళ్లిన హైదరాబాద్ యువకుడు ప్రమాదవశాత్తు అందులో పడి మరణించాడు. హైదరాబాద్‌కు చెందిన శ్రవణ్ (25) స్నేహితుడితో కలిసి కర్ణాటకకు విహారయాత్రకు వెళ్లాడు. సోమవారం బైక్‌ను రెంట్‌కు తీసుకొని కెమ్మనగుండి సమీపంలోని హెబ్బే జలపాతం వద్దకు వెళ్లారు. కొన్ని రోజులుగా వానలు పడుతుండంతో జలపాతం వద్ద ప్రవాహం ఉధృతంగా ఉన్నది. ఇద్దరికీ ఈత రానప్పటికీ సెల్ఫీ తీసుకోవడానికి ప్రయత్నిస్తూ కాలుజారి నీటిలో పడిపోయారు. నీటిలో మునిగేంత లోతు లేనప్పటికీ కాలుజారినప్పుడు శ్రవణ్ తల బండరాయికి తగిలింది. తీవ్రంగా గాయపడిన శ్రవణ్‌ను సమీప ప్రభుత్వ దవాఖానకు తరలించగా, అప్పటికే చనిపోయినట్టు వైద్యులు ధ్రువీకరించారు.

• యెమెన్‌లో బోటు మునక.. 49 మంది మృతి

కైరో, జూన్ 11: యెమెన్ సముద్రతీరంలో వలస కార్మికుల (శరణార్థులు)బోటు ప్రమాదవశాత్తు మునిగిపోయింది. ఈ ప్రమాదంలో 49 మంది చనిపోగా, మరో 140 మంది గల్లంతైనట్టు ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ వలసల సంస్థ మంగళవారం వెల్లడించింది. సోమాలియాలోని ఉత్తర తీరం నుంచి 260 మంది సోమాలిస్, ఇథియోపియన్లను తీసుకొని గల్ఫ్ ఆఫ్ ఎడెన్ మీదుగా బోటు బయలుదేరింది. 320 కిలోమీటర్ల సముద్ర ప్రయాణమార్గంలో బోటు యెమెన్ దక్షిణతీరంలో సోమవారం మునిగిపోయిందని ఆ సంస్థ తెలిపింది. ఇప్పటివరకు 71 మందిని రక్షించినట్టు పేర్కొన్నది.

• విమాన ప్రమాదంలో మలావీ ఉపాధ్యక్షుడి మృతి

బ్లాంటైర్ (మలావీ), జూన్ 11: ఆఫ్రికా దేశం మలావీలో విమానం అదృశ్యమైన ఘటన విషాదాంతమైంది. ఆ విమానం పర్వత ప్రాంతంలో కుప్పకూలటంతో అందులో ప్రయాణిస్తున్న మలావీ ఉపాధ్యక్షుడు సహా 10 మంది దుర్మరణం చెందారు. విమాన ప్రమాదంలో ఉపాధ్యక్షుడు సౌలోస్ చిలిమా మృతిచెందారని దేశ అధ్యక్షుడు లజారస్ చక్వేరా మంగళవారం ప్రకటించారు. విమానం గల్లంతైన ప్రదేశాన్ని గుర్తించామని, శకలాల్లో ఎవరూ ప్రాణాలతో లేరని ఆయన వెల్లడించారు.

• టిబెట్‌లో 30 ప్రాంతాలకు భారత్ కొత్త పేర్లు

న్యూఢిల్లీ, జూన్ 11: టిబెట్‌లో 30 ప్రాంతాలకు భారత ప్రభుత్వం కొత్త పేర్లను ఖరారు చేసింది. టిబెట్‌లోని 11 నివాస ప్రాంతాలు, 12 పర్వతాలు, 4 నదులు, ఒక సరస్సు, ఒక పర్వత మార్గం, ఓ భూభాగానికి.. పేర్ల మార్పును ఎన్డీయే సర్కార్ మంగళవారం ఆమోదించింది. చారిత్రక పరిశోధన, భారత్‌లో కలిసిపోయిన టిబెట్ అనుబంధ ప్రాంతం ఆధారంగా ఈ పేర్లను మార్చుతున్నట్టు భారత్ తాజాగా పేర్కొన్నది. దీనిని పరిగణనలోకి తీసుకొని భారత సైన్యం త్వరలో సరిహద్దు మ్యాప్‌లను విడుదల చేయనున్నది. అరుణాచల్‌పై చైనా మ్యాప్‌లు విడుదల చేయటానికి దీటుగా భారత్ ఈ చర్యను చేపట్టినట్టు తెలుస్తున్నది.

• పెరిగిన షెన్‌జెన్ వీసా ఫీజు

న్యూఢిల్లీ, జూన్ 11: పెరిగిన షెన్‌జెన్ వీసా ఫీజు మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. ఈ వీసా ద్వారా యూరోపియన్ యూనియన్(ఈయూ)లోని 29పైగా దేశాలకు వీసా లేకుండా ప్రయాణించవచ్చు. తాజా పెంపు ప్రకారం పెద్దలు రూ.7,267-8,175; పిల్లలు రూ.3,633-4,087 ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది. యూకే, యూఎస్, ఆస్ట్రేలియా దేశాలు వసూలు చేసే వీసా ఫీజులతో పోలిస్తే తాము పెంచిన వీసా ఫీజులు తక్కువేనని ఈయూ తెలిపింది. షెన్‌జెన్ వీసా ద్వారా ఆరు నెలలలోపు ఒకసారి 90 రోజులపాటు ఈయూ దేశాల్లో బస చేయవచ్చు. ఈ వీసా కేవలం పర్యాటకులకు, కుటుంబ సందర్శనలకు మాత్రమే వర్తిస్తుంది. ఈయూలో ఉద్యోగాలు చేసేవారికి వర్తించదు. ఐర్లాండ్, సైప్రస్ మినహాయించి మిగతా అన్ని ఈయూ సభ్య దేశాల్లో షెన్‌జెన్ వీసా చెల్లుబాటు అవుతుంది. ఈయూలో లేని నార్వే, స్విట్జర్లాండ్, ఐస్‌ల్యాండ్, లిచెన్‌స్టీన్ దేశాల్లో సైతం ఈ వీసాను అనుమతిస్తారు.

• అమెరికా నగరాలకు భూకంపాల ముప్పు

న్యూయార్క్, జూన్ 11: అమెరికాలోని ప్రధాన నగరాలకు భారీ భూకంపాల ముప్పు పొంచిపుందని తాజా అధ్యయనం హెచ్చరించింది. భూమిపై అత్యంత శక్తివంతమైన భూకంపాలు ఏర్పడుతున్న 'కాస్కాడియా సబ్‌డక్షన్ జోన్' (సీఎస్‌జెడ్)పై పరిశోధన జరిపిన సైంటిస్టులు ఈ విషయాన్ని వెల్లడించారు. 'సీఎస్‌జెడ్'లో వచ్చే భూకంపాలు.. తీర ప్రాంతంలో 100 అడుగుల ఎత్తులో సునామీలు ఏర్పడటానికి దారితీస్తాయి. అమెరికాలోని ఉత్తర కాలిఫోర్నియా నుంచి కెనడాలోని బ్రిటిష్ కొలంబియా వరకు విస్తరించిన భాగోళిక ప్రాంతాన్ని సైంటిస్టులు 'కాస్కాడియా సబ్‌డక్షన్' (సీఎస్‌జెడ్)గా పేర్కొన్నారు. ఇది ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన భూకంపాలు, సునామీలు సంభవించే ప్రాంతంగా సైంటిస్టులు చెబుతున్నారు.

యువకుడి మోసం.. యువతి బలవన్మరణం..

తనను ప్రేమించి మరొకరిని పెళ్లాడినందుకు మనస్తాపం

సంఘటనా స్థలం వద్ద దర్యాప్తు చేపడుతున్న ఎస్సై వెంకటేశ్

ఎర్రుపాలెం, జూన్ 11: ఇన్నాళ్లూ ప్రేమించిన యువకుడు తనను మోసం చేసి మరొకరిని వివాహం చేసుకున్నాడన్న విషయం తెలుసుకున్న ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఎర్రుపాలెం మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఎర్రుపాలెం మండలం మొలుగుమాడు గ్రామానికి చెందిన షేక్ రెహీనా (23) హైదరాబాద్‌లో ఓ బ్యూటీపార్లర్‌లో పనిచేస్తోంది. ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం రంగాపురం గ్రామానికి చెందిన ఇస్లావత్ క్రాంతికుమార్‌తో 2020లో ఇన్‌స్టాగ్రాం ద్వారా పరిచయం ఏర్పడింది. అది కాస్తా ప్రేమగా మారడంతో అప్పటి నుంచి ఇటీవలి కాలం వరకూ ఫోన్‌లో మాట్లాడుకోవడం, తరచూ కలుసుకోవడం వంటివి చేసేవారు. ఈ క్రమంలో క్రాంతికుమార్ మరో యువతిని వివాహం చేసుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న రహీనా తాను మోసపోయినట్లు గ్రహించింది. మధిర పట్టణ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో క్రాంతికుమార్‌పై ఫిర్యాదు చేసింది. విచారణ అనంతరం పోలీసులు క్రాంతికుమార్‌ను రిమాండ్ చేసి సత్తుపల్లి సబ్ జైలుకు పంపించారు. ఈ నెల 10న అతడు బెయిల్‌పై విడుదలయ్యాడు. అప్పటికే మనస్తాపంతో ఉన్న రెహీనా ఈ పరిణామాల నేపథ్యంలో మంగళవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో తన చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. రెహీనా తండ్రి మాబుసాహెబ్ ఫిర్యాదు మేరకు ఎస్సై వెంకటేశ్ కేసు నమోదు చేశారు.



SUPER HIT.. నేడే చూడండి
ఛోటా భీమ్
ధమాకా
ఎఎంబి - గచ్చిబౌలి 10.55 AM
ఎఎఎ - అమీర్‌పేట్ 10.55AM
లక్ష్మీకళ - మూసాపేట్ 10.20PM
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
పివిఆర్ ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.50PM
పివిఆర్ ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.30AM
పివిఆర్ నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 4.25PM
పివిఆర్ గలేరియా - పంజాగుట్ట 7.10PM
పివిఆర్ పివిఆర్ - ఎర్రమంజిల్ 11.20AM
పివిఆర్ పివిఆర్ - మూసారంబాగ్ 11.10AM
పివిఆర్ ప్రెస్టన్ ప్లేమ్ ఎ/సి - గచ్చిబౌలి
పివిఆర్ ఐకాన్ - హైటెక్ సిటీ 11.10AM
పివిఆర్ ATRIUM మాల్ -గచ్చిబౌలి
పివిఆర్ ఎస్2 ఎ/సి - మల్లాపూర్
Cinepolis లులు మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinepolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinepolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్ 2.35PM
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinepolis సుధ ఎ/సి- శాలిబండ
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 11.00AM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 11.00AM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
లక్ష్మివరసింహా - మియాపూర్
పివిఆర్ యస్2 - వరంగల్
SVC సినిమాస్ - మంచిర్యాల
ముక్తాఎ2 ఎ/సి - కరీంనగర్
SVC ప్రతిమా ఎ/సి - కరీంనగర్
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
SVC సినిమాస్ ఎ/సి - గద్వాల్
సెవెన్ హిల్స్ ఇన్నోమ్మియా - కైరతాబాద్
ప్వవ్వ కాంప్లెక్స్ - కాటేదాన్
తాబ్కారి 70 ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్
ఐనాక్స్ - బంజారాహిల్స్ 2.00PM
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 5.00PM
ఎం.పి.మాల్ ఎ/సి - కాచిగూడ
సత్యనెక్లెస్ మాల్